గవర్నమెంట్ జాబ్ మీ స్వప్నం అయితే అదే మా లక్ష్యం

# హర్షిత్ ఇనిస్టిట్యూట్

చుట్టుగుంట, ఏలూరు రోడ్, విజయవాడ-4. Cell : 9160419854, 9030450459 www.harshithinstitute.in

ఉచిత Online Exams కొరకు www.99vidya.com

## BIOLOGY

### జీర్ణవ్యవస్థ

1) పిండిపదార్థాలలో C,H,O నిష్పత్తి?
1) 1:2:1 2) 3:1:1 3) 1:1:1 4) 6:4:6

2) ఒక గ్రాము పిండిపదార్థాల నుంచి లభించే శక్తి?
1) 9 కిలో కాలరీలు 2) 8 కిలో కాలరీలు
3) 6 కిలో కాలరీలు 4) 4 కిలో కాలరీలు

3) అమినో ఆమ్లాల పాలిమర్లు?
1) పిండి పదార్థాలు 2) మాంసకృత్తులు
3) కొవ్వులు 4) లిపిడ్లు

4) ఒక గ్రాము కొవ్వు నుంచి లభించే శక్తి?
1) 9 కిలో కాలరీలు 2) 6 కిలో కాలరీలు
3) 4 కిలో కాలరీలు 4) 18 కిలో కాలరీలు

5) కొలెస్టిరాల్ ఒక రకమైన?
1) పిండి పదార్థం 2) మాంసకృత్తులు
3) లిపిడ్ 4) విటమిన్

6) ఇనుము లోపం వల్ల కలిగే దుష్పరిణామం?
1) వంధ్యత్వం 2) కండరాలు కొంగర్లుపోవడం
3) రక్తహీనత 4) వాంతులు

7) ఆరోగ్యవంతమైన దంతాలు, ఎముకలకు ఈ ఖనిజ లవణాలు అవసరం?
1) Ca - P 2) Na - k
3) Mg - Cl 4) Mn - Co

8) మానవుడి దంత సూచిక?
1) కు 2/1 ర 0/1 అచ 2/2 చ 3/3
2) కు 2/2 ర 1/1 అచ 2/2 చ 3/3
3) కు 2/2 ర 0/0 అచ 2/2 చ 3/3
4) కు 1/1 ర 2/2 అచ 3/3 చ 2/2

9) మానవుడి ఆహార నాళానికి అనుబంధంగా ఉన్న అవశేషాయవం?
1) నిమేషక పటలం 2) ఉండుకం
3) పురీషనాళం 4) హ్రస్వా

10) లాలాజలంలోని ఎంజైము?
1) ట్రిప్సిన్ 2) పెప్సిన్ 3)లైపేజ్ 4) టైలిన్

11) దీనిలో ఎంజైములు ఉండవు?
1) జఠరరసం 2) లాలాజలం
3) క్లోమరసం 4) పైత్యరసం

12) జీర్ణక్రియానంతరం మాంసకృత్తులు ఈ విధంగా జల విశ్లేషణ చెందుతాయి?
1) గ్లూకోజ్ 2) అమినో ఆమ్లాలు
3) కొవ్వు ఆమ్లాలు 4) గ్లిజరాల్

13) ఈ అవయవం సరిగా పనిచేయకపోవడం / సంక్రమణకు గురవడంవల్ల కామెర్ల వ్యాధి కలుగుతుంది?
1) క్లోమం 2) ఊపిరితిత్తులు
3) కాలేయం 4) మూత్రపిండాలు

14) కింది వాటిని జతపరచండి?
1) మాంసకృత్తులు ఎ) మాల్టోజ్
2) పిండి పదార్థాలు బి) ట్రిప్సిన్
3) కొవ్వులు సి) ఎమైలేజ్
4) డైశాకరైడ్లు డి) లైపేజ్
1) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
2) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
3) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

15) పిండిపదార్థాలు?
1) మొక్కలలో సంశ్లేషితం కావు
2) జీవులకు అవసరం లేదు
3) జీవులకు ప్రాథమిక శక్తివనరు
4) హార్మోన్

16) మాంసకృత్తుల ఉపయోగం?
1) కణజాలాల నిర్మాణం 2) బలాన్ని ఇవ్వడం
3) రక్తాన్ని ఉత్పత్తి చేయడం
4) గ్లూకోజ్ ఉత్పత్తి

17) కాలేయం విధి?
1) రక్తం నుంచి మూత్రాన్ని వేరు చేయడం
2) అదనంగా ఉన్న గ్లూకోజ్ నిలువ చేయడం
3) రక్తాన్ని శుద్ధి చేయడం
4) హార్మోన్‌లను స్రవించడం

18) జీర్ణక్రియలో సుక్రేజ్ అనే ఎంజైము సుక్రోజ్‌ను ఇలా జీర్ణ చేస్తుంది?
1) గ్లూకోజ్, ఫ్రక్టోజ్ 2) గ్లూకోజ్, మాల్టోజ్
3) గ్లూకోజ్, గాలక్టోజ్ 4) గాలక్టోజ్, మాల్టోజ్

19) పైత్యరసాన్ని స్రవించేది?
1) చిన్నపేగు 2) క్లోమం
3) కాలేయం 4) లాలాజాల గ్రంథులు

20) ట్రిప్సిన్‌ను స్రవించేది?
1) కాలేయం 2) క్లోమం
3) జఠర గ్రంథులు 4) బ్రున్నర్ గ్రంథులు

21) పాలలోని చక్కెర నుంచి ఏర్పడేవి?
1) లాక్టోజ్, గ్లూకోజ్ 2) గ్లూకోజ్, గాలక్టోజ్
3) ఫ్రక్టోజ్, గ్లూకోజ్ 4) ఫ్రక్టోజ్, గాలక్టోజ్

22) ఇదొక మిశ్రమ గ్రంథి?
1) క్లోమం 2) కాలేయం
3) ప్లీహం 4) పీయూషగ్రంథి

23) బైలిరూబిన్, బైలివర్డిన్‌లు?
1) ఎంజైములు 2) హార్మోన్‌లు
3) పైత్యరస వర్ణాలు 4) విటమిన్లు

24) మాంసకృత్తులను జీర్ణం చేసే ఎంజైమ్?
1) ఎమైలేజ్ 2) లైపేజ్
3) మాల్టేజ్ 4) పెప్సిన్

25) ఇనుము, ఇతర లవణాలు అధికంగా ఉండే పదార్థాలు?
1) పప్పులు 2) దుంపలు
3) మాంసం, గుడ్లు 4) ఆకుకూరలు

26) మానవుడిలోని లాలాజల గ్రంథుల సంఖ్య?
1) రెండు జతలు 2) నాలుగు జతలు
3) మూడు జతలు 4) ఐదు జతలు

27) చక్కెరలు, కొవ్వులు, ప్రోటీన్‌ల లాంటి శక్తి పోషకాల నుంచి శక్తి విడుదల చేయడానికి విటమిన్‌లు ....... గా పనిచేస్తాయి?
1) మూలపదార్థాలుగా 2) యాంటీ ఆక్సిడెంట్‌లుగా
3) కో ఎంజైములుగా 4) మార్పు చేసే పదార్థాలుగా

28) వెల్లుల్లి, ఉల్లిపాయలు, పాలు లాంటి తెలుపురంగు ఆహారంలో ట్యూమర్ల నుంచి కాపాడే ....... ఉంటాయి?
1) అల్లిసన్ 2) ఫ్లావనాయిడ్లు
3) యాంథోసయానిన్స్ 4) కెరోటినాయిడ్లు

29) మానవ శరీరంలో అధికంగా ఉండే మూలకం?
1) కాల్షియం 2) ఆక్సిజన్
3) మాంగనీస్ 4) సోడియం

30) మానవ శరీరంలో ఎక్కువగా ఉండే ఖనిజ మూలకం?
1) ఆక్సిజన్ 2) మాంగనీస్
3) కాల్షియం 4) మాంగనీస్

31) మానవ శరీరంలో తక్కువగా ఉండే మూలకం?
1) మాంగనీస్ 2) కాల్షియం
3) క్లోరిన్ 4) ఐరన్

32) కింది వాటిలో సూక్ష్మ మూలకం (Trace element) ?
1) కాల్షియం 2) మెగ్నీషియం
3) సల్ఫర్ 4) ఐరన్

33) పాలు, ఆకుకూరలు, గుడ్లు, రాగులు, అరటిలో పుష్కలంగా లభించే మూలకం?
1) అయోడిన్ 2) కాల్షియం
3) పొటాషియం 4) జింక్

34) కింది వాటిలో ఒక్కదానికి తప్ప మిగతా వాటికి కాల్షియం తోడ్ప డుతుంది?
1) ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉండటానికి
2) స్త్రీలలో పాల ఉత్పత్తికి
3) శరీరంలో ఎర్రరక్తకణాల తయారీకి
4) కోళ్ళకి కాల్షియంను అందించే 'చేపలపొడి' తయారీకి

35) ఎముకలు, దంతాలలో కాల్షియం ఈ రూపంలో ఉంటుంది?
1) కాల్షియం క్లోరైడ్ 2) కాల్షియం కార్బోనేట్
3) కాల్షియం బ్రోమైడ్ 4) కాల్షియం ఆక్సైడ్

36) గాయం తగిలిన చోట రక్తం గడ్డ కట్టడానికి తోడ్పడే మూలకం?
1) కాల్షియం 2) పొటాషియం
3) ఐరన్ 4) అయోడిన్

37) కాల్షియం లోపం వల్ల ఒక్కటి తప్ప అన్ని రుగ్మతలు రావడానికి అవకాశం ఉంది?
1) రికెట్స్ 2) ఆస్టియో పోరోసిస్
3) పిజియాన్ చెస్ట్ 4) గాయిటర్

38) శరీరంలో ఎర్రరక్తకణాలకు ఈ మూలకం ఉపయోగపడుతుంది?
1) ఐరన్ 2) క్లోరిన్
3) కాల్షియం 4) అయోడిన్

39) ఆకుకూరలు, ఖర్జూరం, బెల్లంలో సమృద్ధిగా లభించే మూలకం?
1) అయోడిన్ 2) కాల్షియం
3) ఐరన్ 4) జింక్

40) ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిలో 1 క్యూబిక్ మిల్లీలీటరు రక్తంలో ఎన్ని ఎర్ర రక్తకణాలుంటాయి?
1) 3.5 నుంచి 4.0 మిలియన్లు
2) 4.5 నుంచి 5.5 మిలియన్లు
3) 5 నుంచి 7.0 మిలియన్లు
4) 1 నుంచి 3 మిలియన్లు

41) గర్భిణీ స్త్రీలలో పిండాభివృద్ధికి ఐరన్‌తోపాటు ఇది అవసరం?
1) హైడ్రోక్లోరిక్ ఆమ్లం 2) సిట్రిక్ ఆమ్లం
3) ఫోలిక్ ఆమ్లం 4) హైపోక్లోరిక్ ఆమ్లం

42) సముద్ర సంబంధ ఆహారం నుంచి ఎక్కువగా లభించే ఖనిజం?
1) జింక్ 2) క్లోరిన్ 3) అమోడిన్ 4) ఐరన్

43) ఈ ఖనిజ లోపం వల్ల గర్భిణీ స్త్రీలలో బుద్ధి మాంద్యం గల పిల్లలు జన్మిస్తారు?
1) ఫ్లోరిన్ 2) అయోడిన్3) ఐరన్ 4) క్లోరిన్

44) దంతాలపై ఎనామిల్ ఏర్పడటానికి ఈ ఖనిజం తోడ్పడుతుంది?
1) ఫ్లోరిన్ 2) అయోడిన్
3) జింక్ 4) ఐరన్

45) ఆహారంలో చింతపండు రసాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల దేహంపై ఈ ఖనిజ ప్రభావాన్ని తగ్గించవచ్చు?
1) అయోడిన్ 2) ఐరన్
3) క్లోరిన్ 4) ఫ్లోరిన్

46) అయోడైజ్డ్ ఉప్పు తయారీలో ఉప్పుకు దీన్ని కలుపుతారు?
1) సోడియం అయోడైడ్ 2) పోటాషియం అయోడైడ్
3) అమ్మోనియం అయోడైడ్
4) బ్రోమియమ్ అయోడైడ్

47) అయోడిన్ 123 ఐసోటోప్‌ను దీని కోసం ఉపయోగిస్తారు?
1) టింక్చర్ అయోడిన్ 2) థైరాయిడ్ గ్రంథి పనితీరు
3) PET స్కాన్‌లో 4) థైరాయిడ్ కాన్సర్

48) కృత్రిమంగా పండ్లను మగ్గపెట్టడం కోసం ఎసిటలీన్ వాయు ఉత్పత్తిలో దీన్ని వాడుతారు?
1) కాల్షియం ఆర్సినేట్ 2) కాల్షియంహైపోక్లోర్టైట్
3) కాల్షియం సల్ఫేట్ 4) కాల్షియం కార్బైడ్

49) బ్లీచింగ్ ఏజెంట్‌గా దీన్ని ఉపయోగిస్తారు?
1) కాల్షియం హైపోక్లోరైట్ 2) కాల్షియం కార్బైడ్
3) కాల్షియం ఆర్సినేట్ 4) కాల్షియం సల్ఫేట్

50) ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (pop) లో ఈ కాల్షియం సమ్మేళనాన్ని ఉపయోగిస్తారు?
1) ఆర్సినేట్ 2) సల్ఫేట్
3) కార్బైడ్ 4) హైపోక్లోరైట్

51) కాలేయంలో ఎక్కువగా లభ్యమయ్యే మూలకం?
1) ఐరన్ 2) కాల్షియం
3) అయోడిన్ 4) ఫ్లోరిన్

52) ఈ మూలకం వాయు రూపంలో లభ్యమవుతుంది?
1) కాల్షియం 2) ఐరన్
3) నైట్రోజన్ 4) మెర్క్యూరీ

53) గాయిటర్ ఈ ఖనిజ లోపం వల్ల కలుగుతుంది?
1) అయోడిన్ 2) ఐరన్
3) ఫ్లోరిన్ 4) కాల్షియం

54) మెంకేస్ సిండ్రోమ్ దీని లోపం వల్ల కలుగుతుంది?
1) మెగ్నీషియం (Mg) 2) కాల్షియం (Ca)
3) కాపర్ (Cu) 4) ఐరన్ (Fe)

55) సిలీనియమ్ లోపం వల్ల .... కలుగుతుంది?
1) విరేచనాలు 2) క్రాన్స్ వ్యాధి
3) లివర్ నెక్రోసిస్ 4) ఏదీకాదు

56) ఈ ఖనిజం లోపం వల్ల ఆకలి మందగిస్తుంది?
1) జింక్ 2) కోబాల్ట్ 3) ఐరన్ 4) మాంగనీస్

57) ఈ ఖనిజం గ్లూకోజ్ జీవక్రియ కోసం అవసరం?
1) కాల్షియం 2) జింక్
3) క్రోమియం 4) మెగ్నీషియం

58) మానవులు జీర్ణించుకోలేనిది?
1) పిండిపదార్థం 2) సంక్లిష్టమైన చక్కెరలు
3) విస్వభావ ప్రోటీనులు 4) సెల్యులోజ్

59) క్రింది కణాలు శక్తి కోసం పూర్తిగా గ్లూకోజ్‌పై ఆధారపడతాయి?
1) కండర కణాలు 2) మెదడు కణాలు
3) మూత్రపిండ కణాలు 4) కాలేయ కణాలు

60) గ్లూకోనియోజెనిసిస్ జరిగేముఖ్య ప్రదేశం?
1) మూత్రపిండాలు 2) కాలేయం
3) మెదడు 4) కండరాలు

61) తీవ్ర వ్యాయమం చేసినప్పుడుగ్లైకోలైసిస్ ద్వారా ఏర్పడిన పైరు వేట్ దీనిగా పరివర్తనం చెందుతుంది?
1) అసిటేట్ 2) లాక్టేట్
3) మోనోసోడియం ఫాస్ఫేట్
4) పైరువిక్ ఆమ్లం

62) గ్లూకోనియోజెనిసిస్ అంటే?
1) గ్లైకోజెన్ తయారుకావడం
2) గ్లూకోజ్ పైరువేట్‌గా విడిపోవడం
3) గ్లైకోజెన్ గ్లూకోస్‌గా విడిపోవడం
4) చక్కెర కాని ముడిపదార్థాల నుంచి గ్లూకోస్ తయారు కావడం

63) జంతువులలో తయారయ్యే నిల్వ పాలీశాకరైడ్‌లు?
1) అమైలోపెక్టిన్ 2) గ్లైకోజెన్
3) సెల్యులోస్ 4) కొల్లాజన్

64) న్యూక్లిక్ ఆమ్లాలలోని ప్రధాన సంఘటనాంశాన్ని ఏర్పరచే చక్కెర?
1) రైబోస్ 2) గెలక్టోస్ 3) మాన్నోస్ 4) మాల్టోస్

65) కింది వాటిలో డైశాకరైడ్ కానిది?
1) అమైలోస్ 2) సెల్యులోస్
3) లాక్టోస్ 4) ఏదీకాదు

66) జీవజాలం బతకడానికి కావలసిన తిరుగులేని శక్తిని ఇచ్చేది ?
1) గ్లూకోస్ 2) ఆక్సిజన్
3) సూర్యకాంతి 4) కార్బన్‌డైఆక్సైడ్

67) DNA తయారీలో పాత్ర లేనిది?
1) ATP నుంచి వచ్చే శక్తి 2) మోనోన్యూక్లియోటైడ్‌లు
3) కార్బోనిక్ ఎన్‌హైడ్రేస్ 4) ఎంజైములు

68) మెదడు, రక్తకణాలకు ముఖ్యమైన శక్తి కింది వాటి వల్ల వస్తుంది?
1) ఫ్రక్టోస్ 2) గ్లూకోస్
3) గ్లైకోజెన్ 4) సుక్రోస్

69) మోనోశాకరైడ్‌కు ఉదాహరణ?
1) సుక్రోస్ 2) లాక్టోస్ 3) ఫ్రక్టోస్ 4) మాల్టోస్

70) దీర్ఘకాల ఆరోగ్యం కోసం కింది వాటిని తీసుకోవాలి?
1) కొవ్వులు 2) సంక్లిష్ట కార్బోహైడ్రేట్‌లు
3) సాధారణ కార్బోహైడ్రేట్‌లు
4) ప్రోటీనులు

71) పాలలో ఉండే చక్కెర?
1) సుక్రోస్ 2) లాక్టోస్
3) గాలక్టోస్ 4) ఫ్రక్టోస్

72) సోడాలలో వాడే ఫాస్ఫోరిక్, సిట్రిక్ ఆమ్లాలు?
1) నోటిలోని బాక్టీరియాను నశింపచేస్తాయి
2) లాలాజలాన్ని తటస్థీకరిస్తాయి
3) పళ్ళు పుచ్చిపోయేలా చేస్తాయి
4) పళ్ళ ఎనామిల్ తిరిగి ఏర్పరుస్తాయి

73) రెండవ రకం (టైప్ 2) మధుమేహం రావడానికి ప్రధానమైన కారణం?
1) గుండెజబ్బు 2) ఊబకాయం
3) గర్భధారణ 4) ఉత్సాహభరిత జీవన విధానం

74) హాని కలిగించే గ్లూకోస్ సహనత?
1) మధుమేహ పూర్వస్థితి 2) టైప్-1 మధుమేహం
3) టైప్-2 మధుమేహం 4) హైపర్ గ్లైసీమియా

75) జంతువులూ గ్లూకోస్‌ను కింది రూపంలో భద్రపరచుకొంటాయి?
1) అమైలోజ్ 2) గ్లైకోజెన్
3) గ్లిసరాల్ 4) సెల్యులోస్

76) DNA లో ఉండి RNA లో లేని నైట్రోజన్ క్షారాలు?
1) అడినిన్ 2) గ్వానిన్ 3) సైటోసిన్ 4) థైమిన్

77) కింది వాటిలో సరళ చక్కెర లేదా మోనోశాకరైడ్‌గా పిలువబడేది?
1) గాలక్టోస్ 2) మాల్టోస్
3) లాక్టోస్ 4) సుక్రోస్

78) గుండె కండరాలలోని పెంటోస్ చక్కెర?
1) జైలోస్ 2) జైలులోస్ 3) లైక్సోస్ 4) ఆల్డోస్

79) బ్లడ్‌గ్రూప్‌లో ఉండే కార్బోహైడ్రేటు?
1) ఫ్యూకోస్ 2) జైలోస్ 3) లైక్సోస్ 4) ఫ్రక్టోస్

80) డల్సిటాల్ ఒక?
1) చక్కెర ఆమ్లం 2) డీ ఆక్సీచక్కెర
3) అమైనో చక్కెర 4) చక్కెర ఆల్కహాల్

81) మన ఆహారంలోని కార్బోహైడ్రేట్‌ల ముఖ్య విధి?
1) వేడి, చలి నుండి రక్షణ2) గ్లూకోస్‌కు వనరు
3) అంతర్భాగాలను, కళ్ళను కాపాడుతుంది
4) శరీరానికి కావలసిన ఇంధనాన్ని సమకూరుస్తుంది.

82) గ్లూకోస్ అనుభావిక ఫార్ములా?
1) $(CHO)^2$ 2) $(CH2O)_n$
3) $2(CHO)_n$ 4) $(C2HO)_n$

83) ప్రోటీన్లతో అనుసంధానమైన ఒలిగోసాకరైడ్‌లు?
1) గ్లైకోప్రోటీన్‌లు 2) గ్లైకోలిపిడ్‌లు
3) గాలక్టోసిడేస్‌లు 4) గాంగ్లియోసైడ్‌లు

84) పాలిశాకరైడ్‌లలో మోనోశాకరైడ్‌లు ఈ బంధంతో జతకట్టి ఉంటాయి?
1) పెప్టైడ్ బంధం 2) గ్లైకోసిడిక్ బంధం
3) కోవలెంట్ బంధం 4) అయానిక్ బంధం

85) భూమిపై సమృద్ధిగా లభించే జీవాణువులు?
1) న్యూక్లిక్ ఆమ్లాలు 2) లిపిడ్‌లు
3) ప్రోటీన్‌లు 4) కార్బోహైడ్రేట్‌లు

86) బయోప్లాస్టిక్ వీటి నుంచి తయారు చేస్తారు?
1) పాలిహైడ్రాక్సీ బ్యుటిరేట్‌లు (PHB)
2) పాలిఇథిలీన్‌లు 3) పాలిపెప్టైడ్‌లు
4) పాలిమర్‌లు

87) ఒక గ్రాము కార్బోహైడ్రేట్ వల్ల ఎంత రసాయన శక్తి విడుదల అవుతుంది?
1) 4 కేలరీలు 2) 9 కేలరీలు
3) 40 కేలరీలు 4) 19 కేలరీలు

88) జతపరుచుము

| ఎంజైమ్ | చర్యజరుపు అధస్థపదార్థం |
|---|---|
| 1) లైపేజ్ | ఎ. పెప్టైడ్‌లు |
| 2) న్యూక్లియేజ్ | బి. స్టార్చ్ |
| 3) టయాలిన్ | సి. న్యూక్లికామ్లాలు |
| 4) పెప్టిడేజెస్ | డి. క్రొవ్వులు |

ఎ) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
బి) 1- సి, 2-డి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
డి) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

89) పిండి పదార్థంపై చర్య జరిపి డెక్స్‌ట్రిన్స్, మాల్టోజ్ అను అంత్య ఉత్పాదకాలను ఏర్పరిచే ఎంజైమ్ ఏది?
1) లైపేజ్ 2) టయాలిన్
3) సుక్రేజ్ 4) లాక్టేజ్

90) క్రింది వానిలో ఏ ఎంజైమ్ క్లోమం ద్వారా స్రవించబడి ప్రోటీనుల పై చర్య జరుపుతుంది ?
1) పెప్సిన్ 2) న్యూక్లియేజ్ 3) ట్రిప్సిన్ 4) పెప్టిడేజ్

91) జీర్ణనాళం ప్రారంభం నుండి అంత్యము వరకు ఉండే కొన్ని భాగాల సరియైన వరుసక్రమం?
1) ఆస్యకుహరం, గ్రసని, జీర్ణాశయం, ఆహారవాహిక, చిన్నప్రేగు, పెద్ద పేగు, పురీషనాళం
2) గ్రసని, ఆస్యకుహారం, జీర్ణాశయం, ఆహారవాహిక, చిన్నప్రేగు, పెద్ద పేగు, పురీషనాళం.
3) గ్రసని, ఆస్యకుహారం, జీర్ణాశయం, ఆహారవాహిక, చిన్నప్రేగు, పురీష నాళం, పెద్దపేగు.
4) ఆస్యకుహారం, గ్రసని, ఆహార వాహిక, జీర్ణాశయం, చిన్నప్రేగు, పెద్దపేగు, పురీషనాళం.

92) అంధనాళాన్ని మరియు జెజునాన్ని కలిపే భాగం?
1) ఆంత్రమూలం 2) శేషాంత్రికం
3) కోలాన్ 4) పురీషనాళం

93) క్షీరదాలలో లాలాజలగ్రంథులు క్రింది ఏ భాగంలో ఉంటాయి?
1) ఆస్యకుహరం 2) గ్రసని
3) ఆహారవాహిక 4) నోరు

94) క్రింది వానిలో సరియైనది?
1) దంతాలు డెంటిన్ అనే అత్యంత గట్టి పదార్థంతో ఏర్పడును
2) దంతపు పై భాగాన్ని కప్పుతూ ఎనామిల్ అనే మెరిసే పొర ఉంటుంది.
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2 డి) ఏదీకాదు

95) శాశ్వత దంతాలలో క్రింది ఏ రెండు రకాల దంతాలు సమాన సంఖ్యలో ఉంటాయి?
1) కుంతకాలు, రదనికలు
2) కుంతకాలు, అగ్రచర్వనకాలు
3) అగ్రచర్వనకాలు, చర్వనకాలు
4) కుంతకాలు, చర్వణాకాలు

96) డయాస్టీమా అనగా?
1) కుంతకాలు లోపించడం వలన ఏర్పడే ఖాళీ ప్రదేశం
2) రదనికలు లోపించడం వలన ఏర్పడే ఖాళీ ప్రదేశం
3) అగ్రచర్వణకాలు లోపించడం వలన ఏర్పడే ఖాళీ ప్రదేశం
4) చర్వణకాలు లోపించడం వలన ఏర్పడే ఖాళీ ప్రదేశం

97) జతపరుచుము

| దంతాలు | సాధారణనామం |
|---|---|
| 1) కుంతకాలు | ఎ. విసురుదంతాలు |
| 2) రదనికలు | బి. నములు దంతాలు |
| 3) అగ్రచర్వణకాలు | సి. చీల్చుదంతాలు |
| 4) చర్వనకాలు | డి. కోరపళ్ళు |

1) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
4) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

98) క్రింది వానిలో ఏ హార్మోన్ జీర్ణాశయం నుండి స్రవించబడి జఠర రసం ఉత్పత్తిలో, జీర్ణాశయ కలదలికలకు తోడ్పడును ?
1) సెక్రెటిన్ 2) గాస్ట్రిన్ 3) విల్లికైనిన్ 4) ఎంటిరోకైనిన్

99) క్రింది వానిలో సరియైనది?
1) జీర్ణాశయం నుండి ఆహారం ఆంత్రమూలంలోకి చేరడానికి సెక్రెటిన్ తోడ్పడును
2) ఆంత్రమూలంలో ఉత్పత్తి అయ్యే కొలిసిస్టోకైనిన్ క్లోమరసం ఆంత్రమూలం చేరడంలో తోడ్పడును
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2 డి) ఏదీకాదు

100) క్రింది వానిలో సరియైనది ఏది?
1) పెద్దపేగులో ఎటువంటి ఎంజైమ్స్ ఉత్పత్తి కావు
2) పెద్దపేగులో కొలై Eఅనే బాక్టీరియాను కలిగిన భాగం కోలాన్
3) పెద్ద పేగులో చూషకాలు వంటి నిర్మాణాలు ఉండి చిన్న చిన్న ఆహారేణువులు శోషణం చేసి రక్తంలోకి పంపించును.
ఎ)1,2మాత్రమే బి) 2, 3 మాత్రమే
సి) 1 మాత్రమే డి) 1, 2, 3

## జీర్ణవ్యవస్థ - KEY

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 1 | 2) 4 | 3) 2 | 4) 1 | 5) 3 | 6) 3 | 7) 1 | 8) 2 | 9) 2 | 10) 4 | 11) 4 | 12) 2 | 13) 3 |
| 14) 4 | 15) 3 | 16) 1 | 17) 2 | 18) 1 | 19) 3 | 20) 2 | 21) 2 | 22) 1 | 23) 3 | 24) 4 | 25) 4 | 26) 3 |
| 27) 3 | 28) 1 | 29) 2 | 30) 3 | 31) 1 | 32) 2 | 33) 4 | 34) 4 | 35) 2 | 36) 1 | 37) 4 | 38) 1 | 39) 3 |
| 40) 2 | 41) 3 | 42) 3 | 43) 2 | 44) 1 | 45) 2 | 46) 2 | 47) 1 | 48) 1 | 49) 2 | 50) 1 | 51) 3 | 52) 1 |
| 53) 3 | 54) 2 | 55) 1 | 56) 4 | 57) 4 | 58) 1 | 59) 2 | 60) 4 | 61) 4 | 62) 2 | 63) 1 | 64) 1 | 65) 3 |
| 66) 3 | 67) 3 | 68) 2 | 69) 3 | 70) 2 | 71) 2 | 72) 3 | 73) 2 | 74) 1 | 75) 2 | 76) 4 | 77) 1 | 78) 2 |
| 79) 1 | 80) 4 | 81) 4 | 82) 2 | 83) 1 | 84) 2 | 85) 4 | 86) 1 | 87) 1 | 88) 1 | 89) 2 | 90) 3 | 91) 4 |
| 92) 2 | 93) 1 | 94) 3 | 95) 2 | 96) 2 | 97) 2 | 98) 2 | 99) 2 | 100) 1 | | | | |